# వారెంటీ లేని గ్యారెంటీలు మనకొద్దు

- సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలే ముద్దు
- వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్
- 14వ డివిజన్‌లో విస్తృత ప్రచారం
- పలువురు బీఆర్ఎస్‌లో చేరిక


14వ డివిజన్‌లో ఎమ్మెల్యే అరూరి రమేశ్‌కు బొట్టు పెడుతున్న మహిళలు

పోచమ్మమైదాన్, అక్టోబర్ 29 : వారంటీలు లేని గ్యారంటీలు మనకొద్దని, సీఎం కేసీఆర్ సార్ సంక్షేమ పథకాలే ముద్దని బీఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్ అన్నారు. గ్రేటర్ 14వ డివిజన్ సాయి గణేశ్ కాలనీకి చెందిన మహిళల తోపాటు ఎస్సార్ నగర్‌కు చెందిన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఆదివారం బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అరూరి వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన మహిళలు, ఇతర పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరుతున్నారన్నారు. ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటూ, వారిని కడుపులో పెట్టుకుని కాపాడుకుంటుందని తెలిపారు. అందరూ కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోను గడపగడపకూ తీసుకెళ్లి ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీలో చేరిన వారిలో భూసా మహేశ్, సుజాత, విజయ, భూలక్ష్మి, విష్ణువర్ధన్, ఆడెపు నాగరాజు, రంజిత్, రాజు, శివ, వెంకట్, దేవేంద్రాచారి, దేవిక, రోజా, భాగ్యలక్ష్మి, సునీత, రమ్య, చందనాల శివకుమార్, లావణ్య, రవికుమార్, సుప్రీమ్, గోవర్ధన్, ధర్మ, శ్రీనివాస్, రాజ్యలక్ష్మి, నిఖిల, ప్రవీణ్, సురేందర్, నవ్యశ్రీ ఉన్నారు. కార్యక్రమంలో జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షురాలు ఎల్లావుల లలితా యాదవ్, కార్పొరేటర్ తూర్పాటి సులోచనా సారయ్య, డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ, నాయకులు కేతిరి రాజశేఖర్, గంగ్రాతి భాస్కర్, దుబ్బ శ్రీను, రామ్మూర్తి, మహిళా అధ్యక్షురాలు మాధవి, మోటే చిరంజీవి, గోపాల్, రంగం విజయ, మల్లయ్య పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీలో చేరికలు


పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అరూరి రమేశ్

నయీంనగర్ : వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని 4వ డివిజన్ వార్డు స్వామి తండాకు చెందిన పలువురు నాయకులు హనుమకొండ ప్రశాంత్‌నగర్‌లోని ఎమ్మెల్యే అరూరి రమేశ్ నివాసంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా అరూరి రమేశ్ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా సీఎం కేసీఆర్ మ్యానిఫెస్టోకి పలువురు ఆకర్షితులై పార్టీలో చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ స్వామిరాయుడు, కట్ర్యాల సర్పంచ్ సంపత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ వసంత్‌నాయక్, వీరన్న, రాజ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వస్తే మళ్లీ కష్టాలే

- ఆ పార్టీ నాయకుల మాటలకు మోసపోవద్దు
- ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- బీఆర్ఎస్ స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, అక్టోబర్ 29: కాంగ్రెస్ మాయమాటలకు మోసపోయి ఓటు వేస్తే తెలంగాణకు మళ్లీ కష్టాలు మొదలవుతాయని, ప్రజలు, ముఖ్యంగా రైతులు అప్రమత్తంగా ఉండాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. ఆదివారం స్టేషన్‌ఘన్‌పూర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలు చేస్తూ ఓట్లు దండుకోవాలని చూస్తోందన్నారు. అధికారంలోకి వస్తే మేం కూడా ఉచిత కరెంటు ఇస్తామని చెబుతున్న కాంగ్రెస్, కర్ణాటక, హిమాచల్‌ప్రదేశ్, రాజస్తాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కరెంటు ఎందుకివ్వడం లేదని ఆయ న ప్రశ్నించారు. వ్యవసాయానికి ఐదు గంటలు సరిపోతుందని రేవంత్ రెడ్డి మాట్లాడారని, మరి కర్ణాటకలో రైతుల పంటలు ఎండిపోతే ధర్నాలు, రాస్తారోకోలు ఎందుకు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి కష్టాలు కొని తెచ్చుకోవద్దని తెలంగాణలో కర్ణాటక రైతులు ఎందుకు ప్రచారం చేస్తున్నారో సమాధానం చెప్పాలన్నారు. దేశంలో 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ, ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. నియోజవర్గంలో కడియం గెలిస్తే మళ్లీ లింగంపల్లిలో రిజర్వాయర్ నిర్మాణం చేపడతారని కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని, ఎట్టి పరిస్థితుల్లో నిర్మాణం జరగదని చిల్పూర్ మండల ప్రజలకు హామీ ఇస్తున్నానని కడియం పేర్కొన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతు రుణ మాఫీ తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. రైతులు రుణాలు తీసుకున్న ఖాతాలకు బదులు కొత్తవి ఇవ్వడం వల్ల రుణమాఫీ పాత ఖాతాల్లో పడుతున్నాయని పేర్కొన్నారు. రైతులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించి ఈ సమస్యను పరిష్కరించాలంటూ ముఖ్యమంత్రి కేసీఆర్, కలెక్టర్ దృష్టికి తీసుకుపోయానని, త్వరలోనే ఈ సమస్య పరిష్కారమవుతుందన్నారు. శనివారం బీఆర్ఎస్ ఆత్మీయ సమావేశాన్ని విజయవంతం చేసిన ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మండల పార్టీ మాజీ అధ్యక్షుడు అక్కనపల్లి బాలరాజు, సానాది రాజు ఆధ్వర్యంలో తాటికొండ గ్రామానికి చెందిన 45 మంది యువకులు కాంగ్రెస్ నుంచి కడియం శ్రీహరి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరగా, వారికి కండువా కప్పి ఆహ్వానించారు. సమావేశంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి, బెలిదె వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు మాచర్ల గణేశ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి, పోగుల సారంగపాణి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ఎడ్ల వెంకట స్వామి, ఎంపీటీసీ గున్ను నర్సింహులు, రైతుబంధు సమితి సభ్యుడు రాపోలు మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్ కోతి రేణుకారాములు, అనితా సుధాకర్ బాబు, గ్రామ అధ్యక్షులు మునిగల రాజు, పొన్న శ్రీనివాస్, కందుల గట్టయ్య, జోగు కుమారస్వామి, అంబటి కిషన్ రాజు పాల్గొన్నారు.

## మీకు సేవ చేసే అవకాశం కల్పించండి : కడియం

అనేక మంత్రి పదవులు చేపట్టి, ఉమ్మడి రాష్ట్రంలో నాకంటూ గుర్తింపు తీసుకొచ్చిన స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజల సంక్షేమమే నాలక్ష్యం.. ఈ ఎన్నికల్లో మీరు మరోసారి నాకు సేవ చేసే అవకాశం కల్పించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరి కోరారు. ఆదివారం నియోజకవర్గ కేంద్రంలో శివునిపల్లి ఎంపీటీసీ బూర్ల లతాశంకర్ ఆధ్యక్షతన శివునిపల్లి బొడ్రాయి నుంచి ప్రచార రథంపై ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ మీరు ఇచ్చిన అవకాశంతో ఈ నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, మీకు ఏనాడు తలవంపులు వచ్చేలా నడుచుకోలేదన్నారు. నిజాయితీతో పని చేసి మీరు మెచ్చేలా పనిచేశానని కడియం శ్రీహరి అన్నారు. మరోసారి అవకాశం ఇస్తే సీఎం కేసీఆర్ సహకారంతో దళితబంధు, గృహలక్ష్మి, బీసీ, మైనార్టీబంధు పథకాలను అర్హులైన వారికి అందిస్తానని, నిత్యం మీకు అందుబాటులో ఉంటూ మీ కష్ట సుఖాలలో పాలు పంచుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు మాచర్ల గణేశ్, ఎంపీటీసీ గుర్రం రాజు, సీనియర్ నాయకుడు పార్శి కృష్ణారావు, మాజీ ఎంపీటీసీ గుర్రం ఫాతికుమార్, సొసైటీ డైరెక్టర్ తోట సత్యం, కడియం యువసేన గ్రామ అధ్యక్షుడు బూర్ల రాజు, మాజీ సర్పంచ్ కొంతం శ్రీనివాస్, నాయకులు వంగ శ్రీనివాస్, ఏసుబాబు, గ్రామ అధ్యక్షుడు బైరి బాలరాజు, మార్కెట్ డైరెక్టర్ చిగురు సరిత, శ్రీను పాల్గొన్నారు.


నడికూడ: కంఠాత్మకూర్ కాంగ్రెస్ నాయకులకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

# సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ని గెలిపిస్తాయి

- తొమ్మిదేళ్లలోనే అరవై ఏళ్ల అభివృద్ధి
- ప్రతిపక్షాల కల్లబొల్లి మాటలు నమ్మొద్దు
- పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- బీజేపీ, కాంగ్రెస్ పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరిక

నడికూడ, (పరకాల) అక్టోబర్ 29 : బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలే మూడోసారి పార్టీని గెలిపిస్తాయని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం పరకాల పట్టణంలోని 19వ వార్డుకు చెందిన కాంగ్రెస్ పార్టీ యువత, 2వ వార్డుకు చెందిన బీజేపీ అధ్యక్షుడు బొచ్చు సంపత్ ఆయా పార్టీలకు రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి చల్లా ధర్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 60 ఏండ్ల పాలనలో కాంగ్రెస్ పార్టీ చేయని అభివృద్ధిని బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిందన్నారు. ఆనాడు కరెంట్ కష్టాలతో రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. నేడు స్వరాష్ట్రంలో 24గంటల ఉచిత కరెంటు అందిస్తున్నట్లు తెలిపారు. నిత్యావసర వస్తువులు, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచి, సామాన్యుల నడ్డి విరిచిన బీజేపీకి ప్రజలు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. వారు పాలిస్తున్న రాష్ట్రాల్లో ఎందుకు 24 గంటల కరెంటు, రైతు బీమా, రైతు బంధు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో మాత్రమే కల్లిబొల్లి మాటలు చెప్పి ప్రజలను మోసం చేయడమే కాంగ్రెస్, బీజేపీల నైజమన్నారు. పార్టీలో చేరిన వారిలో ఎల్తురి సంపత్ వర్ధన్, రేణికుంట్ల రాహుల్, బొట్ల విష్ణు, బొజ్జ వినయ్, అర్రే చంటి, చంద్రగిరి ప్రవీణ్, చంద్రగిరి నవీన్, రోకండ్ల శేఖర్, దండ్ర ఆదిత్య, పాసుల రాకేశ్, రోకండ్ల వికాస్, కొయ్యడ ప్రవీణ్, ఒంటేరు సమేదర్, సిలువేరు రమేశ్, సందీ, కోటి, చినూన, బాలు, మహేశ్ ఉన్నారు. అలాగే, నడికూడ మండలంలోని కంఠాత్మకూర్ గ్రామం నుంచి పలువురు కాంగ్రెస్ నాయకులు కూడా ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లోకి చేరారు. పార్టీలో చేరిన వారిలో కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షుడు బాషిక శ్రీనివాస్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి గూడూరు మధుకర్, సామాజి ప్రసాద్, రాజమల్లు, సాంబయ్య, మన్తేపురి కుమార్ (జానీ), సామాజి రాజేందర్ (కోటి), సారయ్యతో పాటు 50మంది వరకు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు దురిశెట్టి చంద్రమౌళి, జడ్పీటీసీ కోడెపాక సుమలతా కరుణాకర్, సర్పంచ్ రేకుల సతీశ్, సుదాటి వెంకన్న, గోల్కొండ సదానందం, గుడికందుల శివ, దేవేందర్ పాల్గొన్నారు.

### నీరుకుళ్ల గ్రామం నుంచి..

ఆత్మకూరు : ఆత్మకూరు మండలం నీరుకుళ్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు అర్షం విక్రమ్ ఆదివారం ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పార్టీకి విధేయంగా పనిచేసే వారికి కచ్చితంగా సముచిత స్థానం కల్పిస్తామన్నారు. నియోజకవర్గంలో యువతకు ప్రాధాన్యం ఉస్తున్నామన్నారు. పార్టీలో ఉంటూ పార్టీకి వ్యతిరేక విధానాలు కొనసాగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బలరాం, గ్రామ పార్టీ అధ్యక్షుడు మానగాని సాంబమూర్తి, సీనియర్ నాయకులు ఓదేల రమేశ్, మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజు కుమారస్వామి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కాంతాల కేశవరెడ్డి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.


ఆత్మకూరు : నీరుకుళ్ల గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి